ఇంటగ్రేటెడ్ స్కూల్స్ దిశగా అడుగులు

2లో

RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | ఆదివారం | 25 -02 - 2024

సంపుటి: 1 | సంచిక : 279 | పేజీలు : 4 | వెల : 5/-

లెక్క తేలదు.. కిక్కు తగ్గదు!

- ఎడతెగని ఢిల్లీ లిక్కర్ స్కామ్
- ఇంకా కొనసాగుతున్న విచారణ
- నోటీసులతోనే కాలయాపన
- ప్రజల్లో దర్యాప్తు సంస్థలు పలుచన
- రాజకీయం దాగుందని చర్చలు
- బీజేపీ, బీఆర్ఎస్‌ల 'మద్య'బంధం

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సీబీఐ ఇందులో నిందితురాలిగా పరిగణించింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు కూడా ఇచ్చింది. ఈ కేసులో ఫిబ్రవరి 26న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీబీఐ వర్గాలు చెబుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే కల్వకుంట్ల కవితను సీబీఐ మూడుసార్లు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. 2022లో ఇదే కేసులో సీబీఐ ప్రశ్నించింది. లిక్కర్ కేసులో నిందితురాలిగా సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులను సవరిస్తూ తాజాగా మరోసారి సీబీఐ నోటీసులు ఇచ్చింది. అప్పుడు చేసిన దర్యాప్తు తర్వాత కవితను నిందితురాలిగా సీబీఐ పరిగణించింది. లిక్కర్ కేసులో సీబీఐ హైదరాబాద్‌లోని కవిత నివాసంలో ఆమెను విచారణ చేసి.. ఆమె స్టేట్‌మెంట్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా కొన్నిసార్లు కవితను ఢిల్లీలోని తమ కార్యాలయానికి ఆహ్వానించి ప్రశ్నించింది. ఆఖరు సారి గత ఏడాది జనవరి 16న విచారణకు రావాల్సిందిగా కవితకు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈ నెల 26న తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ ఢిల్లీ సీబీఐ విభాగం

మిగతా 2వ పేజీలో...

పుంజుకుంటదా..? పంచుకుంటరా..!

గులాబీ ఓటు.. పయనమెటు?

- బీఆర్ఎస్ ఓటుబ్యాంకుకు బీటలు
- కారు పార్టీకి తగ్గుతున్న ప్రజాదరణ
- పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికో ఆదరణ
- సొమ్ము చేసుకునే పనిలో కాంగ్రెస్, బీజేపీ

BHARAT RASHTRA SAMITHI

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : పార్లమెంటు ఎన్నికలకు తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌తోపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సమా-యత్తం అవుతున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీకలంటే ముందే బీజేపీ ప్రచారం కూడా ప్రారంభించింది. నేడో రేపో పది స్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కూడా దూకుడు పెంచింది. మహబూబ్‌నగర్ అభ్యర్థిగా వంశీచందర్‌రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల్లో పుంజుకోవాలని చూస్తోంది. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలతోపాటు ఎంపీలు కూడా పక్కచూపులు చూస్తున్నారు. ఇప్పటికే పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ వెంకటేశ్‌నేత కాంగ్రెస్‌లో చేరాడు. మరో ఇద్దరు ముగ్గురు కూడా పార్టీ మారతారని తెలుస్తోంది. ఈ క్రమంలో లోక్ సభ ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్‌కు కత్తిమీద సాములా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ఆ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ప్రధాన కారణం. కేసీఆర్ అహంకార పూరిత వైఖరి, కుటుంబ పాలన గులాబీ ఓటమిలో కీలకపాత్ర పోషించాయి. ఓటమి తర్వాత బీఆర్ఎస్ ఓటు బ్యాంకు కూడా పడిపోతోంది. కంచుకోట అనుకున్న నియోజకవర్గాల్లోనే గులాబీ

మిగతా 4వ పేజీలో...

బీజేపీ జోష్!

- గెలుపు లక్ష్యంగా అడుగులు
- ముమ్మరంగా నేతల యాత్రలు
- పక్కా వ్యూహాలతో ప్రజల్లోకి
- కేంద్ర పాలనపై విస్తృత ప్రచారం



మోడీ గ్యారంటీ గట్టెక్కిస్తుందా...

అభ్యర్థుల ఎంపికపై నేడు ఢిల్లీలో భేటీ

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో బీజేపీ పార్టీ ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణ లోనూ మరింత దూకుడు పెంచింది. తెలంగాణలో 10 రోజుల పాటు సాగే విజయ సంకల్ప్ యాత్రతో లోక్ సభ ఎన్నికల కోసం మొదటి దశ ప్రచారాన్ని ఇప్ప టికే ప్రారంభించి మంచి జోష్ మీద ఉంది. ఈ యాత్రను నాలుగు వేర్వేరు ప్రాంతాలకు చెందిన పార్టీ సీనియర్ నేతలు ఒకేసారి జెండా ఊపి ప్రారం భించి ప్రజల్లోకి వెళ్లారు. హైదరాబాద్ లో జరిగే విజయ్ సంకల్ప్ యా-త్రలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొనబోతున్నారు. అమిత్ షా రాకతో విజయ్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాలు చురుగ్గా సాగనున్నాయి. అయితే తొలి దశ ప్రచారం ముగిసిన తర్వాత

మిగతా 2వ పేజీలో...

మేడారం జాతర ముగింపు

హైదరాబాద్- ప్రభాతసూర్యుడు : అమ్మవారి కుంకుమ భరిణె అంత పవిత్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను పొత్తిళ్ళలో పెట్టుకుని కాపాడుకుంటాం. జాతర విజయ వంతంలో సహకరించిన ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రజాప్రతిని ధులు, అధికారులు,, పోలీసులు, దేవాదాయ శాఖ, శానిటేషన్ సిబ్బంది, ఇతర శాఖలకు చెందిన ప్రతి ఉద్యోగికి, సిబ్బందికి హృద యపూర్వక కృతజ్ఞతలని మంత్రి కొండా సురేఖ అన్నారు. మేడారం సమ్మక్క

మిగతా 2వ పేజీలో...

బీఆర్ఎస్‌కు మరో షాక్

4లో

- జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత పార్టీకి గుడ్‌బై
- రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన
- నేడు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వెల్లడి

చిన్నారెడ్డికి ప్లానింగ్ కమిషన్

4లో

తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

- భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్
- అదుపుతప్పి నదిలో బోల్తా
- 15 మంది మృతి

4లో

త్వరగా యాదాద్రి ప్లాంట్‌ను పూర్తి చేయాలి

ఉప ముఖ్యమంత్రి భట్టి

నల్గొండ -ప్రభాతసూర్యుడు : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. తరువాత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షలో కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందనా దీప్తి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వంలో

మిగతా 3వ పేజీలో...

అబ్కారీ వంతు ఆగయా..!

- ఎక్సైజ్ శాఖపై అవినీతి మరకలు
- బార్ లైసెన్స్‌లపై అనుమానాలు
- సర్కారు చెవిలో రహస్యాలు
- అంతు తేల్చేందుకు ఆదేశాలు

ABKARI BHAVAN
అబ్కారీ భవన్
HEAD QUARTERS
PROHIBITION & EXCISE DEPARTMENT
TELANGANA STATE
CORPORATE OFFICE
TELANGANA STATE BEVERAGES CORPORATION LTD.
Picxy

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : అబ్కారీ శాఖ పేరు ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ శాఖలోని కొంతమంది అవినీతిపరులు బార్‌ల షిఫ్టింగ్ పేరిట భారీగా దండుకుంటున్నారు. ఉన్న బార్‌ను ఒకచోట నుంచి మరోచోటికి మార్చేందుకు పెద్ద మొత్తంలో బేరాలు కుదుర్చుకుని సూట్ కేసులు నింపేసుకున్నారు. ఇప్పుడు ఆ లంచగాళ్లు మింగిన అవినీతిని కక్కించడమే కాకుండా ఇంకా ఏయే కోణాల్లో అక్రమ వసూళ్లు చేశారో బయటకు లాగే ప్రయత్నం చేస్తోంది తెలంగాణ సర్కార్. ఈ ఇష్యూను సీరియస్‌గా తీసుకుని లోతైన దర్యాప్తు దిశగా అడుగులు వేస్తోంది.ఎన్నికలకు ముందు గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున మద్యం, బార్ షాపులకు లైసెన్స్‌లు ఇచ్చేశారు. ఆ సమయంలో లైసెన్స్‌లు తీసుకున్నవాళ్లు ఉఊఓఅ పరిధిలో బార్ పెట్టుకోవాలన్నా, షిఫ్ట్ చేసుకోవాలన్నా ముడుపులు ఇవ్వాల్సిందేనని కొందరు అధికారులు డిమాండ్ చేశారట. ఒక్కో బార్ షాపు షిఫ్ట్ చేసేందుకు దాదాపు 20 లక్షల వరకు అధికారులు డిమాండ్ చేసినట్లు వినికిడి. గ్రేటర్ పరిధిలో బార్ పెట్టాలంటే కొన్ని రూల్స్ ఉన్నాయి. బిల్డింగ్ పర్మిషన్, లిక్కర్ పర్మిషన్, బార్ కౌంటర్, పార్కింగ్, కిచెన్ ఏరియా, టాయిలెట్స్, ఫైర్ సేఫ్టీ అనేవి తప్పనిసరిగా ఉండాలి. అలాగే ట్రేడ్ లైసెన్స్, లీజ్ డాక్యుమెంట్, లేబర్ లైసెన్స్ రిజిస్టర్ ఉండాలి. సరిగా ఉన్న

మిగతా 2వ పేజీలో...

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

వన దేవతలను దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్

మేడారం - ప్రభాతసూర్యుడు : మేడారం జాతర సందర్భంగా గద్దెల మీద కొలువైన సమ్మక్క, సారాలమ్మా ను శనివారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ దర్శించుకున్నారు. ముందుగా గద్దెల ముందు ఏర్పాటు చేసిన తులాభారం వద్ద స్పీకర్ తన 72 కిలోల ఎత్తు బంగారాన్ని సమర్పించారు.అనంతరం గద్దెల వద్దకు చేరుకొని చీర, గాజులు, పసుపు కుంకుమ సమర్పించి తల్లులకు పూజలు చేసారు.అన్నీ శాఖల అధికారులు సమన్వయము గా పనిచేసి జాతర ను అత్యంత వైభవం గా నిర్వహిస్తున్నారని వారందరిని స్పీకర్ అభినందించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానని, జాతర కు వచ్చిన ప్రతీ భక్తున్ని అమ్మవారు ఆశీర్వదిస్తారని స్పీకర్ అన్నారు. స్పీకర్ వెంట రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఉన్నారు.

మోడీ గ్యారంటీ గట్టెక్కిస్తుందా?

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ మరో వారం పదిరోజుల్లో వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. ఇక తెలంగాణలో ప్రధానంగా మూడు పార్టీల మధ్యే పోటీ కనిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఉత్సాహంలో కాంగ్రెస్ ఉంది. అదే స్ఫూర్తితో లోక్‌సభ ఎన్నికల్లోనూ 10 నుంచి 14 సీట్లు గెలవాలని వ్యూహరచన చేస్తోంది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నైరాశ్యంలో ఉంది. పార్లమెంటు ఎన్నికల్లో సిట్టింగు స్థానాల్లో అయినా గెలిచి పరువు నిలుపుకోవాలని భావిస్తోంది. ఇక జాతీయ పార్టీ బీఆర్ఎస్ 2019 ఎన్నికల్లో 4 స్థానాల్లో గెలిచింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 8 అసెంబ్లీ స్థానాల్లో గెలిచింది. ఈ నేపథ్యంలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 8 నుంచి 10 స్థానాలపై గురిపెట్టింది.దేశంలో మోదీని మరోసారి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. దక్షిణాదిలో కర్ణాటక, తెలంగాణలోనే ఆ పార్టీకి పట్టు ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాల్లో ఎక్కువ స్థానాలు సాధించాలని భావిస్తోంది. ఇప్పటికే విజయసంకల్ప యాత్ర పేరుతో ప్రచారం ప్రారంభించింది. మొత్తం ఐదు క్లస్టర్లుగా 17 లోక్‌సభ స్థానాలను విభజించుకుని యాత్ర కొనసాగిస్తోంది. మరోసారి మోదీని గెలిపిద్దాం అనే నినాదంతో యాత్రను కొనసపాగిస్తున్నారు. మోదీ క్రేజ్, అయోధ్య రామమందిరం ఈరెండే ప్రధాన అస్త్రాలుగా ప్రచారం సాగిస్తోంది. ఈ రెండే పార్టీకి మైలేజీ తెస్తాయని కమలనాథులు భావిస్తున్నారు. భారతీయుల 500 ఏళ్ల కలను సాకారం చేసిన నేతగా మోదీని జాతీయస్థాయిలో బీజేపీ ప్రమోట్ చేస్తోంది. అదే సమయంలో పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తోంది. ఈ రెండు అస్త్రాలతోనే తెలంగాణలో 8 నుంచి 10 సీట్లు కొల్లగొట్టాలని చూస్తోంది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ 4 ఎంపీ స్థానాల్లో విజయం సాధించింది. నాడు బీజేపీకి ఒక ఎమ్మెల్యే మాత్రమే ఉన్నాడు. ఇక ఇప్పుడు అసెంబ్లీలో సీట్లు, ఓట్లు పెరిగాయి. దీంతో ఈసారి రెట్టింపు స్థానాల్లో గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. రామ భక్తులను అయోధ్యకు తీసుకెళ్లడం, మోదీ ఫొటోలతో కూడిన కార్డులు ఇంటింటికీ పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలతో పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నారు. మరి తెలంగాణ నేతల ప్రయత్నాలు ఏమేరకు ఫలిస్తాయో చూడాలి.

> దక్షిణాదిలో కర్ణాటక, తెలంగాణలోనే ఆ పార్టీకి పట్టు ఉంది. ఈ నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాల్లో ఎక్కువ స్థానాలు సాధించాలని భావిస్తోంది. ఇప్పటికే విజయసంకల్ప యాత్ర పేరుతో ప్రచారం ప్రారంభించింది. మొత్తం ఐదు క్లస్టర్లుగా 17 లోక్‌సభ స్థానాలను విభజించుకుని యాత్ర కొనసాగిస్తోంది. మరోసారి మోదీని గెలిపిద్దాం అనే నినాదంతో యాత్రను కొనసపాగిస్తున్నారు. మోదీ క్రేజ్, అయోధ్య రామమందిరం ఈరెండే ప్రధాన అస్త్రాలుగా ప్రచారం సాగిస్తోంది. ఈ రెండే పార్టీకి మైలేజీ తెస్తాయని కమలనాథులు భావిస్తున్నారు.

నూతన ఆవిష్కరణల్లో 'గురునానక్' విద్యార్థుల ప్రతిభ

ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యాసంస్థలో ప్రతిభావంతులైన విద్యార్థులు విద్యార్థినులు నూతన ఆవిష్కరణల ద్వారా వారిలోని ప్రతిభ పాటవాలను బయటకు తెస్తూ ఎంతోమందికి మార్గదర్శకంగా ఉంటున్నారు. కారి మోటార్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో కోయంబతూర్ లో జరిగిన 11 వ జాతీయస్థాయి గో కార్ట్ డిజైన్ ఛాలెంజ్ ఈవీ, సివీ (ఎలక్ట్రిక్ కార్ అండ్ కమర్షియల్ కార్) సెగ్మెంట్ లో మెకానికల్ బ్రాంచ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తూ టీం సూపర్ ఇగ్నైట్ (టీ ఎస్ ఐ) వారి శిక్షణ మార్గదర్శకంలో తమ ప్రతిభ పాటవాలను ఆవిష్కరించే అవకాశం ఉన్న ఈ వీ వేరియంట్ లో జాతీయ స్థాయిలో 23 కాలేజీలు పాల్గొనగా అందులో మూడవ స్థానాన్ని సి వీ సెగ్మెంట్ లో 44 కాలేజీలు పాల్గొనగా అందులో 6 వ స్థానాన్ని దక్కించుకుని తెలంగాణ రాష్ట్రం తరపున మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గగన్ డీప్ సింగ్ కోహ్లీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు పాల్గొని నూతన ఆవిష్కరణల ద్వారా వారి ప్రతిభను ప్రదర్శిస్తున్నందుకు సంతోషంగా ఉందని ఇలాంటి ఆవిష్కరణలకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వారికి ఉంటాయని చెపుతూ వారిని నూతన ఆవిష్కరణల పై దృష్టి పెట్టేవిదంగా కృషి చేస్తున్న అధ్యాపకులను కూడా ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ఎస్ సైనీ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ కే.వెంకట రావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.పార్థసారధి, డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, మెకానికల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ విజయ్ కుమార్, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : తెలంగాణలోని పలు జిల్లాల్లోశని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా అక్కడక్కడ వర్షపు జల్లులు కురుస్తాయని సూచించింది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఖమ్మం, నల్లగొండ మినహా మిగిలిన ప్రాంతాల్లో సాధారణ స్థాయిలోనే నమోదు అవుతున్నాయి.

బీజేపీ జోష్!



మొదటిపేజీ తరువాయి..

ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటించి బహిరంగ సభలో ప్రసం గించే అవకాశాలున్నాయి. అయితే తేదీ, స్థలం ఇంకా ఖరారు కాలేదు. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలలో ఆకట్టుకునే స్ట్రైక్ రేట్ తో, బిజెపి తన ఓట్ల శాతాన్ని దాదాపు ఏడుశాతం మెరుగుపరుచుకుంది. లోక్ సభ ఎన్నికలకు ఓటర్ల ఆదరణ పరంగా బీజేపీ తమ ప్రత్యర్థులైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కంటే చాలా ముందంజలో ఉందని చెప్పక తప్పదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 13.90 శాతం ఓట్లు సాధించి 8 అసెంబ్లీ సెగ్మెంట్లను గెలుచుకుంది. అదే ఊపుతో మరిన్ని లోక్ సభ స్థానాలను కైవసం చేసుకోవాలనుకుంటుంది.లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే 'ముందస్తు ప్రచారం' మైలేజ్ పొందడానికి 'విజయ్ సంకల్ప యాత్ర'ను ప్రారంభించింది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, గోవా ముఖ్య మంత్రి ప్రమోద్ సావంత్, కేంద్రమంత్రులు బీఎల్ శర్మ, పురుషోత్తం రూపాలా సహా పార్టీకి చెందిన ప్రముఖ జాతీయ నాయకులు 'విజయ్ సంకల్ప్ యాత్రలను' ప్రారం భించారు. బీజేపీ రాష్ట్ర శాఖ తెలంగాణను ఐదు క్లస్టర్లుగా విభ జించి ప్రతి క్లస్టర్ కు 'స్టార్ లీడర్స్'ను కేటాయించి ఆయా ప్రాంతాల్లో ప్రచార యాత్రను నడిపించింది.ఉమ్మడి ప్రాజెక్టులను కేంద్ర నియంత్రణలో ఉన్న కేఆర్ ఎంబీకి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించ డాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఇటీవల నల్ల గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించినప్ప టికీ, చుట్టూ పెద్దగా కార్యకలాపాలు కనిపించడం లేదు. కాంగ్రెస్ కూడా పెద్దగా యాక్టి వ్‌గా లేదు. కానీ బీజేపీ సంకల్ప యాత్రతో ముందుంది. ఇక అయోధ్య రామ మందిర లాంటి అంశాన్ని తీసుకొని బీజేపీ ప్రజల్లోకి వెళ్లి ఆకట్టుకోబోయే వ్యూహంలో ఉంది.

అబ్కారీ వంతు ఆగయా..!

మొదటిపేజీ తరువాయి..

ఈ డాక్యుమెంట్లను ఎక్సైజ్ కమిషనర్ ఆఫీసులో దరఖాస్తు చేస్తే అన్ని పరిశీలించి క్లియర్ గా ఉంటే వెంటనే బార్ పెట్టుకోవడానికి, షిఫ్ట్ చేయడానికి పర్మిషన్ ఇస్తారు ఎక్సైజ్ అధి కారులు. రూల్స్ క్రాస్ చేసి దండుకునే బ్యాచ్ చాలా డిపార్ట్‌మెంట్స్‌లో ఉంటారు. అలాంటి బాపతే ఎక్సైజ్ శాఖలోనూ ఉన్నారు. దాదాపు రూ. 20లక్షలు నుండి 30లక్షల రూపాయలు ఇచ్చిన వాళ్లకు బార్ షిఫ్ట్ చేసేందుకు ఆగమేగాల మీద పర్మిషన్ ఇచ్చారట. ఇలా నాలుగు నెలల్లోనే కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు తెలుస్తోంది. ఎక్సైజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే ఓ ఉన్నతాధికారితో పాటు కీలకమైన స్టేషన్ల ఇన్స్‌పెక్టర్లు ఆధ్వర్యంలో ఈ అవినీతి తంతు నడుస్తోందట. గత ప్రభుత్వ హయాంలో ఈ శాఖలో పోస్టింగ్ కోసం పైరవీలు కూడా పెద్ద ఎత్తున జరిగాయట. అక్కడ పెద్దోళ్లకు చెల్లించిన సొమ్మును రాబట్టుకునేందుకు ఇప్పుడు బార్ లైసెన్స్, షిఫ్టింగ్‌ల కోసం వచ్చే యజమానుల నుంచి లక్షల్లో లంచాలను డిమాండ్ చేస్తున్నారట. అలా ఖాళీ అయిన జేబులను ఇలా నింపుకుంటున్నారట అబ్కారీ శాఖ అవినీతి బకాసురులు.ఎక్సైజ్ శాఖలో బార్ చాటున సాగుతున్న అవినీతి యవ్వారం తెలంగాణ సర్కార్ దాకా వెళ్లింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవడంతో ఉన్నాధికారులు రంగంలోకి దిగారట. ఎక్కడెక్కడ.. ఏ రకంగా.. ఏ రూట్లో ఈ అవినీతి సాగింది. ఎవరెవరు ఉన్నారు.. ఎవరి డైరక్షన్‌లో ఈ అవినీతి సాగిందన్న కోణంలో విచారణ చేపట్టింది రాష్ట్ర సర్కార్.

లెక్క తేలదు.. కిక్కు తగ్గదు!

మొదటిపేజీ తరువాయి..

ఆమెకు నోటీసులు ఇచ్చింది. మద్యం అమ్మకాలకు సంబంధించి అక్కడి ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో అనేక అక్రమాలు జరిగాయని, అమ్మకందారులకు లబ్ధి చేకూర్చేలా దీన్ని రూపొందించారన్న ఆరోపణలపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఇందులో పెద్దఎత్తున డబ్బులు చేతులు మారినట్లు సీబీఐ ఆరోపణ. నిధుల మళ్లింపునకు సంబంధించి ఈడీ కూడా మరో కేసు నమోదు చేసింది. గత ఏడాది ఫిబ్రవరి 26న అప్పటి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోదియాను అరెస్టు చేశారు. మద్యం అమ్మకాల్లో కీలకంగా మారిన సౌత్ కార్టల్ తరఫున కవిత కీలకంగా వ్యవహరించారని, మద్యం వ్యాపారులతో కలిసి పలుమార్లు సమావేశాలు నిర్వహించారని, ఇదే పనిమీద పలుమార్లు ఢిల్లీ కూడా వచ్చారన్నది సీబీఐ, ఈడీల వాదన.మహిళల్ని ఇంటి వద్దనే విచారించాలని కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఆ పిటిషన్ ఈడీ కేసునకు సంబంధించింది. ఇప్పుడు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెలాఖరులో విచారణ జరగనున్న సమయంలో సీబీఐ నోటీసులు కలకలం రేపుతున్నాయి. ఈ కేసులో ఆమె ఛార్టర్డ్ ఎకౌంటెంట్ బుచ్చిబాబు, ఆమె తరఫున ప్రతినిధులుగా వ్యవహరించినట్లు కేసులో పేర్కొన్న మద్యం వ్యాపారి, వైసీపీ నాయకుడు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి, అరుణ్‌రామచంద్ర పిళ్లై, శరత్‌చంద్రారెడ్డి, అభిషేక్ బోయినపల్లిని కూడా ఈడీ అరెస్టు చేసింది. వీరిలో మాగుంట రాఘవరెడ్డి, శరత్‌చంద్రారెడ్డిలు అప్రూవర్‌లుగా మారి బెయిల్ సంపాయించారు. తన భార్యకు ఆరోగ్యం బాగాలేదని రామచంద్ర పిళ్లై అభ్యర్థన మేరకు న్యాయస్థానం అతనికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మిగతావారు ఇంకా జైల్లోనే ఉన్నారు.దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు హైదరాబాద్ వచ్చి కవితను ఆమె ఇంట్లో ప్రశ్నించారు. ఈడీ అధికారులు మాత్రం రెండుసార్లు ఢిల్లీ పిలిపించి విచారించారు. తర్వాత సుప్రీంకోర్టులో విచారణకు హాజరు కాకుండా ఆదేశాలు తెచ్చుకున్నారు కవిత. సీబీఐ నోటీసులు జారీ చేసింది కాబట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చుట్టూ సీబీఐ ఉచ్చు బిగిస్తున్నట్టేనా.. అంటే.. ఈ కేసు బయటకు వచ్చిపన్నటి నుండి జరుగుతున్న పరిణామాలను చూస్తే.. కవిత సేఫ్ అన్న అభిప్రాయం ఎక్కువ మందికి వస్తుంది. పార్లమెంటు ఎన్నికలకు ముందే బీఆర్ఎస్, బీజేపీకి మధ్య ఎటువంటి లాలూచీ కుస్తీ లేదని నిరూపించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి బీజేపీ అగ్రనాయకత్వం తంటాలు పడుతున్న నేపథ్యంలో ఢిల్లీ మద్యం కేసులో ఫిబ్రవరి 26న విచారణకు రావాలంటూ సీబీఐ తాజాగా నోటీసులు జారీ చేసిందని ఎక్కువ మంది నమ్ముతున్నారు. ఎందుకంటే..సీబీఐ కవితను ప్రశ్నించి నెలలు గడిచిపోతోంది. గతంలో హైదరాబాద్ వచ్చి రెండు సార్లు కవితను ప్రశ్నించింది సీబీఐ. రెండో సారి ప్రశ్నించినప్పుడు మరోసారి పిలుస్తామని చెప్పి నోటీసులు ఇచ్చారు. మళ్లీ ఇప్పటి వరకూ సీబీఐ నుంచి పిలుపు రాలేదు. మధ్యలో కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బాగా లబ్ధిపొందారని, ఆస్తులు సంపాదించారని, కొన్ని వివరాలతో చార్జిషీట్ వేశారు. మళ్లీ పట్టించుకోలేదు. ఇప్పుడు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈడీ కేసులు వేరు.. సీబీఐ కేసులు వేరు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ వేరుగా విచారణ జరుపుతోంది. ఆ విచారణను తనను పిలవొద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. నెలల తరబడి వాయిదాల మీద వాయిదాలు పడుతూనే ఉంది. కవిత రిలాక్స్ అవుతూనే ఉన్నారు. ఇప్పుడు సీబీఐ నోటీసులు ఇచ్చింది. సౌత్ లాబీ నుంచి దాదాపుగా అందరూ అప్రూవర్లు అయ్యారు కవిత తప్ప. అలా అప్రూవర్ అయిన మాగుంట రాఘవరెడ్డి ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా కవితకు నోటీసులు ఇచ్చారని అంటున్నారు. అయితే కవితకు నోటీసులు వెనుక అసలు టార్గెట్ కేజ్రీవాల్ అని ఢిల్లీ రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చెబుతున్నాయి. సీబీఐ కేసు నమోదు చేసింది..? మనీ లాండరింగ్ మీద..డబ్బు లావాదేవీల మీద కాదు. స్కామ్ పాలసీలో మార్పు.. క్విడ్ ప్రో కో వంటి అంశాల మీద. మనీ లాండరింగ్ మీద..డబ్బు లావాదేవీల మీద ఈడీ కేసులు నమోదు చేసింది. పాలసీ మార్పు విషయంలో మాగుంట రాఘవరెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. కేజ్రీవాల్ కు, ఆమ్ ఆద్మీ పార్టీకి డబ్బు అందేలా చేశామని ఆయన అంటున్నారు. సౌత్ లాబీకి సంబంధించినంత వరకు ఈ వ్యవహారంలో కవిత పాత్ర కీలకం కాబట్టి ఆమెను విచారణకు పిలుస్తున్నారు. కానీ కవితను గట్టిగా ఫ్రేమ్ చేసే అవకాశాలు లేవని.. కేజ్రీవాల్ ను మాత్రమే టార్గెట్ చేస్తారని అంటున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో గతంలో కేజ్రీవాల్ ను సీబీఐ విచారించింది. ఈడీ విచారణకు మాత్రం కేజ్రీవాల్ హాజరు కావడం లేదు. కవిత విచారణ తర్వాత కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంది.కవిత విచారణకు హాజరవడం కష్టమేనని న్యాయపరమైన అవకాశాల్ని వెదుక్కుంటారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తన పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ ఉన్నందున హాజరుకాబోనని సమాధానం ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ విషయంలో సీబీఐ స్పందన తీవ్రంగా ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలనుకోవడం లేదు. అయితే కేంద్ర దర్యాప్తు సంస్థ .. ఎలా స్పందిస్తుందో అంచనా వేయడం కష్టం. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. ఇటీవల కూడా.. తెలంగాణకు వస్తున్న బీజేపీ నేతలు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎవర్నీ వదిలేది లేదని, తప్పు చేసిన వారిని జైలుకు పంపుతామని అంటున్నారు. అందుకే.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో తదుపరి పరిణామాలు అంచనా వేయడం కష్టమేనని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

> మద్యం అమ్మకాలకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో అనేక అక్రమాలు జరిగాయని, అమ్మకందారులకు లబ్ధి చేకూర్చేలా దీన్ని రూపొందించారన్న ఆరోపణలపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఇందులో పెద్దఎత్తున డబ్బులు చేతులు మారినట్లు సీబీఐ ఆరోపణ. నిధుల మళ్లింపునకు సంబంధించి ఈడీ కూడా మరో కేసు నమోదు చేసింది. గత ఏడాది ఫిబ్రవరి 26న అప్పటి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోదియాను అరెస్టు చేశారు. మద్యం అమ్మకాల్లో కీలకంగా మారిన సౌత్ కార్టల్ తరపున కవిత కీలకంగా వ్యవహరించారని, మద్యం వ్యాపారులతో కలిసి పలుమార్లు సమావేశాలు నిర్వహించారని, ఇదే పనిమీద పలుమార్లు ఢిల్లీ కూడా వచ్చారన్నది సీబీఐ, ఈడీల వాదన.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

పాతబస్తీ ఎందుకు అభివృద్ధి కావడం లేదు ?

హైదరాబాద్- ప్రభాతసూర్యుడు : పాతబస్తీ ఎందుకు అభివృద్ధి కావడం లేదని నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ ప్రశ్నించారు. పాతబస్తీలోని ఎంఐఎం ప్రజాప్రతినిధులు రాష్ట్ర, గ్రేటర్ బడ్జెట్ కేటాయింపులలో తీవ్ర అన్యాయం జరిగినా నిలదీయక పోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పథకాలన్నీ పాతబస్తీకి ఎందుకు చేరడం లేదని నిలదీశారు. ప్రభుత్వం చొరవ తీసుకొని పాతబస్తిని అభివృద్ధి చేస్తే ఎంతోమందికి ఉపాధి కలుగుతుందని తెలుస్తుంది. పాత నగరం రోడ్లు, డ్రైనేజీ పరిసరాల అభివృద్ధి మూసి శుభ్రపరచడం, మురికివాడల ప్రజలకు ఆర్థికంగా అభివృద్ధి పడేలా తోడ్పాటు కల్పించేలా కృషి చేయాలన్నారు. పాతబస్తీ అభివృద్ధితో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు గైడ్స్, హోటల్స్, రవాణా, వివిధ వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, ఎంతో మంది యువకులకు, ఉపాధి కలుగుతుందని వివరించారు. పాతబస్తీ అభివృద్ధిని మెరుగుపరిచి పాతబస్తీ చారిత్రకతను చాటి చెప్పాలన్నారు.

రాజేంద్రనగర్‌లో దొంగలు

రంగారెడ్డి, ప్రభాతసూర్యుడు : రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ పరిధిలోని హైదర్ గూడ కేశవ్‌నగర్ కాలనీలో దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి అందినకాడికి దోచుకున్నారు. 2 తులాల బంగారం, వెండి ఆభరణాలతో పాటు ఒరిజినల్ ఇంటి పత్రాలను ఎత్తుకెళ్లారు. వరుసగా మూడు ఇండ్లకు బయటి నుండి గడియ పెట్టి పని కానిచ్చారు. బాధిత కుటుంబ వివాహం నిమిత్తం ఇంటికి తాళాలు వేసి కర్నూలు వెళ్లింది. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, కావలి బుగ్గ రాములు

మంచాల -ప్రభాత సూర్యుడు : మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాష ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంచాల మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, ఆరుట్ల మాజీ సర్పంచ్ సుంకరి పండరినాథ్ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు వెళ్లిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పట్టు వీడని విక్రమార్కుడిలా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ నాయకులు అండగా ఉంటూ ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాటం చేసిన గొప్ప నాయకుడు మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. ఇప్పటికీ ఎవరికైనా ఎలాంటి సమస్య ఎదురైన అప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించే గొప్ప ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పదవి చోటు కల్పిస్తే నియోజకవర్గ మరింత అభివృద్ధి చేస్తాడని కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని, పార్టీ అధిష్టానం స్పందించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నాం. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఇప్పటికీ ఏ పార్టీలోకి వెళ్లకుండా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న సీనియర్ నాయకులకు పార్టీ అధిష్టానం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, నామినేటెడ్ పదవులు సీనియర్ నాయకులను గుర్తించి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆరుట్ల కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు కావలి బుగ్గ రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి కృష్ణ ముదిరాజ్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ బుట్టి కృష్ణ ముదిరాజ్, ఎంఆర్ఆర్ మండల అధ్యక్షులు రావుల రాఘవ కురుమ, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసర మోని అశోక్ ముదిరాజ్, కావలి శ్రీనివాస్ ముదిరాజ్, బుట్టి జంగయ్య ముదిరాజ్, సుంకరి జయంతి గౌడ్, తిమ్మగల యాదయ్య, జోగు ఎల్లయ్య, మెగావత్ జాని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యాచారం తహసీల్దార్‌కు 'వరికుప్పల' శుభాకాంక్షలు

యాచారం -ప్రభాత సూర్యుడు : యాచారం మండల తహసీల్దార్‌గా నూతన భాధ్యతలు చేపట్టిన అయ్యప్పను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ మల్కీజ్ గూడా గ్రామా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేరంగుల పాండు కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా వరికుప్పల సుధాకర్ మాట్లాడుతూ యాచారం మండలంలో ఉన్నటువంటి భూమి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఆన్లైన్ రికార్డు లో లేనటువంటి భూములను ఆన్లైన్ రికార్డు లోకి చేర్చాలని భూమి ఆన్లైన్ లో లేనటువంటి రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారని కనీసం వారికీ ప్రభుత్వ రైతుబంధు కూడా రావడం లేదని స్పష్టం చేశారు. మండలం లో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ఎం.ఆర్.ఓ సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రభుత్వం నుండి ధ-రణి మార్పులతో కూడిన ఆర్డినెన్స్ రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పోటీదారుల పేర్లు ఎంపిక

- **బీజేపీ అభ్యర్థుల ఖరారుపై కసరత్తు**
- **నేడు ఢిల్లీలో అమిత్‌షాతో భేటీ**
- **హాజరుకానున్న తెలంగాణ నేతలు**

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బొక్కబోర్లాపడిన బీజేపీ కనీసం పార్లమెంట్ ఎన్నికల్లో అయినా పరువు నిలుపుకునేందుకు తీవ్రంగా కష్టపడుతోంది. కొత్త సీట్ల సంగతి ఎలా ఉన్నా ఉన్నవాటిని కాపాడుకోవడంపై దృష్టి సారించింది. ఇప్పటికే విజయసంకల్ప యాత్ర పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఆపార్టీ ప్రచార రథాలు పరుగులెడుతుండగా... అభ్యర్థుల ఎంపికపై కేంద్ర అధిష్టానం దృష్టిసారించింది.అభ్యర్థుల జాబితా ఇప్పటికే సిద్ధం కాగా..వీటిపై చర్చించేందుకు నేడు తెలంగాణ నేతలతో అమిత్ షా కీలక భేటీ నిర్వహించనున్నారు.

బీజేపీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి చివరి నిమిషం వరకు అభ్యర్థులను తేల్చకపోవడమూ ఓ కారణమని బీజేపీ భావిస్తోంది. అభ్యర్థులను ఖరారు చేయకపోవడంతో...ప్రచారానికి ఎక్కువ సమయం లేకుండా పోయిందని ఆ పార్టీ పెద్దలు భావిస్తున్నారు. అందుకే ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితా ముందుగానే ప్రకటించేందుకు కమలదళం కసరత్తు చేస్తోంది. ఆ దిశగా ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టిన రాష్ట్ర నాయకత్వం లోక్ సభ అభ్యర్థుల జాబితాను ఢిల్లీకి పంపింది. ముందుగానే అభ్యర్థుల విషయంలో క్లారిటీ ఇవ్వాలని భావిస్తోంది. ఢిల్లీ అధిష్టానం ఈ ఆశావహుల జాబితాపై చర్చించేందుకు రాష్ట్ర నాయకులను ఢిల్లీకి పిలిపించింది.

బలబలాలేంటి ?



ఢిల్లీలో నేడు తెలంగాణ నేతలతో కేంద్రమంత్రి అమిత్ షా(కీలక సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర నాయకత్వం పంపిన ఆశావహుల జాబితాపై చర్చించనున్నారు. అభ్యర్థుల బలబాలాలు, సామాజిక వర్గం, ఆర్థికస్థితిగతులు, పార్టీ పరంగా ఉన్న కమిట్ మెంట్ అన్ని అంశాలపైనా చర్చించనున్నారు. అమిత్ షా నివాసంలో జరిగే ఈ భేటీలో బీజేపీ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా కూడా పాల్గొననున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పార్లమెంటరీ బోర్డు సభ్యులు లక్ష్మణ్, తెలంగాణ ఇంచార్జులు తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, చంద్రశేఖర్ వారితో పాటు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఈటల రాజేందర్ కూడా హాజరయ్యే అవకాశం ఉందిగత పార్లమెంట్ ఎన్నికల సమయానికి తెలంగాణలో బీజేపీ అంత బలంగా లేకున్నప్పటికీ అనూహ్యంగా 4 పార్లమెంట్ స్థానాలు గెలుచుకుని సత్తా చాటింది. దీంతో తెలంగాణలో పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులజాబితా రోజురోజుకు పెరిగిపోతోంది. ఇప్పటికే ఆశావహుల పేర్లు కేంద్ర అధినాయకత్వానికి చేరగా....నేడు జరిగే సమావేశంలో ప్రతి నియోజకవర్గానికి మూడు పేర్లతో జాబితా రూపొందించనున్నారు. వచ్చేవారంలో జరగనున్న బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో చర్చించి వారిలో ఒకరిని ఫైనల్ చేయనున్నారు. ఈ సమావేశంలోనే దేశవ్యాప్తంగా బీజేపీ పోటీచేయనున్న అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేసే అవకాశం ఉంది. వాటిల్లో తెలంగాణ నుంచి సగానికి పైగా అభ్యర్థులు ఉండేలా కసరత్తు చేస్తున్నారు. అభ్యర్థులను ముందుగానే ప్రకటించి తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం ముమ్మరం చేసేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. తెలంగాణలో అభ్యర్థుల తరపున ఢిల్లీ పెద్దలతోపాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ప్రచారానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

మేడారం జాతర ముగింపు

మొదటిపేజీ తరువాయి..

సారలమ్మ జాతరను భక్తులు అనుక్షణం ఆస్వాదించేలా, జాతరను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి మంత్రి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణలో అన్ని శాఖలు పరస్పర సహకారంతో, సమన్వయంతో వ్యవహరించి, చిత్తశుద్ధిని కనబరిచి ఈ మహా జాతరను దిగ్విజయవంతంగా పూర్తి చేసాయని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జాతర పనులను ముందు నుండే ప్రణాళికాబద్ధంగా చేపట్టడంతో భక్తులు అమ్మవార్లను ప్రశాంతంగా దర్శించుకొని, మొక్కులు చెల్లించుకొని, సంతృప్తితో తిరుగు ప్రయాణమయ్యారని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం భక్తులకు అడుగడుగునా అన్ని వసతులను కల్పించేందుకు శాయశక్తులా ప్రయత్నం చేసిందని మంత్రి స్పష్టం చేశారు. కోట్లాదిగా పోటెత్తిన ఈ మహాజాతరలో తెలిసీ తెలియక భక్తులు ఏమైనా ఇబ్బందులకు గురైతే పెద్ద మనసుతో క్షమించాలని మంత్రి విన్నవించారు

సాయిబాబా గుడి నిర్మాణానికి భూమిపూజ

తుర్కయంజాల్ - ప్రభాత సూర్యుడు : శనివారం తురకయంజాల్ మున్సిపాలిటీలో 10వ వార్డు పరిధిలోని న్యూ శోభ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీ సాయిబాబా నూతన గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కొత్త కురుమ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరగా యాదాద్రి ప్లాంట్‌ను పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఉన్న అలవాట్లను పద్ధతులను అధికారులు మార్చుకోవాలి. త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలి. పవర్ ప్రాజెక్ట్ జాప్యం కారణంగా రాష్ట్ర ఖజానాపై మోయలేని భారం పడింది. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు వేగవంతం చేసేందుకే క్షేత్రస్థాయి పర్యటన చేసాం. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుంది. ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు ప్రత్యేక పాలసీ తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. యాదాద్రి పవర్ ద్వారా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు దక్కాలి. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ పవర్, రెనేవబుల్ ఎనర్జీ వైపు వెళ్తుంటే గత పాలకులు థర్మల్ పవర్ వైపు దృష్టిసారించారు. కాంటాక్ట్ చేపట్టిన ప్రభుత్వ రంగ సంస్థ బీహెచ్ఈఎల్ త్వరగా పూర్తి చేయకపోతే సంస్థకు చెడ్డ పేరు వస్తుంది. ప్రాజెక్టు పనుల్లో నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అన్నారు.

అంబేద్కర్ అందరివాడు

యాచారం - ప్రభాతసూర్యుడు : యాచారం మండలం పరిధిలోని నక్కిక్ సింగారంలో దార బుగ్గయ్య -ఈశ్వరమ్మ కుమారుడు, దార బాలు-లాస్యకు వివాహం జరిగింది. ఈ వేడుక సందర్భంగా వధూవరులు అంబేద్కర్ విగ్రహానికి నమస్కరించి పూలమాలవేసి స్మరించుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం నిర్మూలన కోసం చేసిన పోరాటం స్థిరస్థాయిగా మిగిలిపోయిందని తెలుపుతూ అంబేద్కర్ అందరివాడు. ఆశయాలు ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడని ,వందేళ్ళ క్రితం చదువుకున్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజల కోసం రాజ్యాధికారం కావాలని సింహ గర్జన చేసిన మహనీయుడు అంబేద్కర్.ఈ దృశ్యాన్ని చూసిన గ్రామస్తులు, బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

మేడారంలో ట్రాఫిక్ జాం!

ములుగు - ప్రభాతసూర్యుడు : మేడారం లో భారీ ట్రాఫిక్ జాం ఏర్పడింది. జాతరకు వచ్చిన భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. తాడ్వాయి నుండి మేడారం వరకు గల కీకారణ్యంలో ట్రాఫిక్ ఆగిపోయింది. నీళ్లు లేక పిల్లలు, పెద్దలు నానా యాతన పడ్డారు. జాతరకు ఆరువేల బస్సులు కేటాయించడం, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యంతో ఈ సారి జాతరకు జనాలు పోటెత్తారు. భక్తులను రద్దిని బట్టి క్లియర్ చేయడంలో అధికారులు విఫలం చెందారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్,కేంద్ గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా పర్యటించడంతో భక్తుల దర్శనానికి ఆలస్యమయింది. వారంతా పొద్దుపోయిన తర్వాత మేడారం బయలు దేరారు. భక్తులు తిరుగు ప్రయాణంలో ఉండాల్సిన భక్తులు కుడా పెద్ద సంఖ్యలో వుండడంతో ట్రాఫిక్ జాం అయిందని తెలుస్తున్నది. 2012 సంవత్సరంలో 18 గంటలు ట్రాఫిక్ జాం అయి భక్తులు అరిగోస పడ్డారు. గతంలో సింగిల్ రోడ్డు,న్యారో కాల్వర్టులు ఉన్న కారణంగా ట్రాఫిక్ జాం అయింది.కానీ ఇప్పుడు డబుల్ రోడ్డులో నిర్మించినా గంటల తరబడి ట్రాఫిక్ జాం కావడం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి.

సంపాదకీయమ్..

ప్రణాళిక లేకపోవడమే ఇబ్బంది

వ్యవసాయ ప్రణాళికలను తయారు చేయకుండా రైతుల ఇష్టా నిష్టాలపై వ్యవసాయ ఉత్ప త్తులను సాగించింది. అంత కుముందు ఉన్న వ్యవసాయ ప్రణాళికలను 2021 -22 నుండి పూర్తిగా ఎత్తి వేసింది. మార్కెట్ ధరలను బట్టి రైతులు పంటలు పండించడమే తప్ప ప్రణాళికా బద్ధంగా వ్యవసాయ ఉత్పత్తి జరగలేదు. వ్యవసాయ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులు చేయాలని జరిపిన ఆందోళనలు ప్రభుత్వం పట్టించుకోలేదు. వరి, పత్తి పంటలకు ఇచ్చిన ప్రాధాన్యం ఇతర పంటలకు ఇవ్వలేదు. రాష్ట్రంలో సాగుభూమి 21163 లక్షల ఎకరాలు కాగా, వాస్తవంగా సాగుచేసింది 11123 లక్షల ఎకరాలు మాత్రమే. అందులో యాసంగి 70 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. అనగా వానాకాలం, యాసంగి కలిసి 200 లక్షల ఎకరాలు మాత్రమే సాగయింది. చాలామంది రైతులు చవిటి భూములలో కూడా పత్తి లాంటి పంటలు వేసి నష్టపోతున్నారు. ఏ భూమిలో ఏ పంటలు వేయాలన్నది భూసార పరీక్షలు నిర్వహించి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి. భూసార పరీక్షలు జరిపి రైతులకు 'సాయిల్ హెల్త్ కార్డు' ఇవ్వాలి. భూసార పరీక్షలు జరపడం పదేళ్లుగా అమలు చేయనందున రైతులు తమకు తోచిన పంటలు పండిస్తున్నారు. పప్పులు, నూనెలు, ముతకధాన్యాల ఉత్పత్తులు హెచ్చుతగ్గులకు గురవు తున్నాయి. ముతక ధాన్యాల ఉప ఉత్పత్తులు దిగుమతులు చేసుకుంటున్నాము. ఒకవైపున జనాభా 1.9 శాతం పెరుగుతుండగా వ్యవసాయ భూమి విస్తీర్ణం తగ్గుతున్నది. పెరుగు తున్న జనాభాకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకతలు నిరంతరం పెరగాలి. ఇందుకుపంటల పరిశోధనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలి. 2014 తర్వాత నుంచి వ్యవసాయ పరిశోధనా ఫలితాలను కూడా దిగుమతి చేసు కున్నాము. మోన్‌శాంటో, డ్యూపాంట్, కార్గిల్, సింజెంటా, బేయర్ లాంటి సంస్థలు వ్యవసాయ పరిశోధనలు చేసి లాభాలు సంపాదిస్తున్నాయి. రాష్ట్ర వాతావారణానికి అనుకూలంగా ప్రాంతీయంగా వ్యవసాయ పరిశోధనలు జరగాలి. ఇతర దేశాలలోని పరిశోధనా ఫలితాలను వినియోగించడం ద్వారాపంటల ఉత్పత్తులు దెబ్బతిని రైతులు నష్ట పోతు న్నారు. ప్రతి మూడువేల ఎకరాలకు ఒక ఏఈఓను (వ్యవసాయ విస్తరణాధికారి) నియమించాలని రైతులు ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ నేటికీ తగినంతమంది వ్యవసాయ అధికారులను గత ప్రభుత్వం నియమించలేదు. హార్టికల్చర్ శాఖలో 2179 పోస్టులకు గాను 901 ఖాళీగా ఉన్నాయి. వ్యవసాయ శాఖలో 2,800 పోస్టులు ఖాళీలున్నాయి. రాష్ట్రంలో 1,167 గోదాముల ద్వారా 24.74 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సౌకర్యాన్ని కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 2014 వరకు 710 గోదాములలో 7.39 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉంది. ఆ తర్వాత ప్రకటించిన 457 గోదాముల నిర్మాణం నేటికీ పూర్తికాలేదు. వ్యవసాయ ఉత్పత్తులను గ్రేడింగ్ చేసి బాక్సులు లేదా సంచులలో నింపి గోదాములలో నిల్వ చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెస్ చేసి అదనపు ఆదాయం వచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించి ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి.వ్యవసాయ ప్రణాళికలో పంట రుణాలుఅత్యంత కీలకమైనవి. రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం బ్యాంకుల వాణిజ్య వ్యాపారంలో 40 శాతం వ్యవసాయ రంగానికి రుణాలివ్వాలి. అందులో 18 శాతం పంటరుణాలు ఇవ్వాలి. అందుకు తగినవిధంగా ప్రతి ఏటా మే నెలలో వ్యవసాయ రుణ ప్రణాళికను తయారు చేయాలి. కానీ వ్యవసాయ శాఖ ఆగస్టులో రుణప్రణాళికను విడుదల చేస్తున్నది. వ్యవసాయ బడ్జెట్ తగినంత కేటాయించకపోవడం వల్ల వ్యవసాయా భివృద్ధికి, నూతన టెక్నాలజీని వినియోగించడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. 2023?24లో రూ. 18,370 కోట్లు కేటాయింపులు చూపారు. కానీఇందులో రైతుబంధు రూ. 11,704 కోట్లు, రైతు బీమా రూ. 1,167 కోట్లు, వ్యవసాయ రుణమాఫీ రూ. 4,692 కోట్లు, మొత్తం రూ. 17,565 కోట్లు కేటాయించారు.ఈ పథకా లను మినహాయిస్తే వ్యవసాయానికి కేటాయించింది రూ. 807 కోట్లు మాత్రమే. వ్యవసాయ ప్రణాళికను శాస్త్రీయంగా రూపొందించడం వలన వ్యవసాయ ఉత్పత్తులు పెరగడానికి రాష్ట్రంలో వాతావరణ అనుకూలత ఉంది. సమ శీతోష్ణ వాతావరణం వలన రాష్ట్రంలో విత్తనోత్పత్తితో పాటు వాణిజ్య పంటలకు, హార్టికల్చర్ పంటలకు అవకాశాలున్నాయి. వాతావరణాన్ని బట్టిపంటలు పండించేందుకు తగిన శిక్షణనివ్వాలి. ప్రభుత్వ రంగంలోని పరిశోధనా కేంద్రాలకు శాస్త్ర వేత్తలను, నిధులను కేటాయించి అధికోత్పత్తికి దోహదం చేయాలి.

బీఆర్ఎస్‌కు మరో షాక్

- జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత పార్టీకి గుడ్‌బై
- రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన
- నేడు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వెల్లడి

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన శోభన్ రెడ్డి.తార్నాక డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఫిబ్రవరి 25న ఆదివారం కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని డిప్యూటీ మేయర్ కార్యాలయ సభ్యులు వెల్లడించారు. కాగా కొద్దీ రోజులుగా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం పట్ల అసంతృప్తితో ఉన్న డిప్యూటీ మేయర్ పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు రాజీనామా లేఖను పార్టీ అధినేతకు పంపించారు. పార్టీలో ఉద్యమకారులకు మనగాడలేదంటూ రాజీనామా లేఖలో మోతే దంపతుల ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ శ్రీలతతో పాటు మరో ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తోందిఇక మాజీ హైదరాబాద్ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ చేరనున్నట్లు తెలుస్తోంది. ఆయన కోడలు రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డితో కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసుకున్నారు. త్వరలో వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ చేరనున్నట్లు తెలుస్తోంది. వీరితో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సైతం సీఎం రేవంత్‌ను కలుసుకున్నారు. ఇక ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి సతీమణి వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు.మరోవైపు మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ దళిత నాయకుడు డీ రాజేశ్వర్‌రావు కాంగ్రెస్ గూటికి చేరారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. చాలకాలం పాటు ఆయనకు ఎమ్మెల్సీగా కొనసాగిన అనుభవం ఉంది. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డికి అత్యంత ఆత్మీయుడిగా పేరు గడించారు. వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్సీగా చేశారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఫాలోవర్‌గా ఉన్నారు. స్టేట్ క్రిస్టిషన్ మైనార్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు రాజేశ్వర్. ఈక్రమంలోనే త్వరలో మరింత మంది కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు క్యూ కట్టనున్నారు

ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

ట్రాక్టర్ అదుపుతప్పి నదిలో పడి 15 మంది మృతి

లక్నో - ప్రభాతసూర్యుడు : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి నదిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో మొత్తం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో చిన్నారులు కూడా ఉండటం కలచివేస్తోంది. మాఘ పూర్ణిమ సందర్భంగా కొందరు భక్తులు గంగా నదిలో పవిత్ర స్నానం చేసేందుకు ట్రాక్టర్‌లో కదర్‌గంజ్‌కు బయల్దేరారు. కస్‌గంజ్ సమీపంలోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి నదిలో పడిపోయింది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో ఏడుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పలువురు యాత్రికులు గాయపడ్డారు. స్పందించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌గ్ర్భ్భాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ప్రకటించారు.

చిన్నారెడ్డికి ప్లానింగ్ కమిషన్

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియాకమైన చిన్నారెడ్డి కేబినెట్ హోదాను ఉంటుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుంచి చిన్నారెడ్డి పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కానీ అంతలోనే చిన్నారెడ్డి పేరును తొలగిస్తూ మేఘా రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. అయితే మేఘారెడ్డి కూడా విజయం సాధించలేదు. టిక్కెట్ ప్రకటించిన తర్వాత తొలగించినప్పటికీ చిన్నారెడ్డి ఫీల్ కాలేదు. ఆయన పార్టీ కోసం పని చేశారు. జి.చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985లో యువజన కాంగ్రెస్ నేతగా ఉన్న చిన్నారెడ్డి.. వనపర్తి నియోజకవర్గంలో పోటీ చేసి టీడీపీ అభ్యర్థి బాలకృష్ణయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. 1989లో మళ్లీ పోటీ చేసి బాలకృష్ణయ్యపై విజయం సాధించి, తొలిసారి శాసనసభలో అడుగుపెట్టారు చిన్నారెడ్డి. 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రావుల చంద్రశేఖర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 1999 ఎన్నికల్లో రావుల చంద్రశేఖర్ రెడ్డిపై చిన్నారెడ్డి 3,500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2004 ఎన్నికల్లోనూ గెలుపొందారు. వైఎస్సార్ కేబినెట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేశారు. 2009 ఎన్నికల్లో రావుల చేతిలో ఓటమి పాలయ్యారు చిన్నారెడ్డి. 2014 ఎన్నికల్లో చిన్నారెడ్డి గెలుపొందారు. మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు చిన్నారెడ్డి. 2018 ఎన్నికల్లో నిరంజన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2021లో జరిగిన హైదరాబాద్- రంగారెడ్డి - మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూశారు.ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కేబినెట్ హోదా కలిగి వుండడంతో పాటు కేబినెట్ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితుడిగా ఉంటారు. వినోద్ కుమార్ ఈ పదవిలో మూడేళ్లు కొనసాగుతారు. రాజకీయాల్లో, పరిపాలనా అంశాల్లో ఉన్న అనుభవంతో పాటు తెలంగాణ రాష్ట్ర భౌగోళిక, సామాజిక, ఆర్థిక అంశాల పట్ల అవగాహన కలిగిన చిన్నారెడ్డి సేవలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని రేవంత్ రెడ్డి ఈ పదవి ఇచ్చారు.

బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పని చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే సీనియర్ నేతలకు పదవులు ప్రకటించాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది. ఇందులో భాగంగానే కీలక పదవుల భర్తీ చేపడుతున్నట్లుగా కనిపిస్తోంది.

పుంజుకుంటదా..? పంచుకుంటరా..!

మొదటిపేజీ తరువాయి..

పార్టీ నేతలు పార్టీలు మారుతున్నారు. ఇక ఆ పార్టీ నేతలు నిర్వహించిన సర్వేలో లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 2 నుంచి 3 స్థానాలు మాత్రమే గెలుస్తుందని తేలడం ఆ పార్టీకి మింగుడు పడడం లేదు.ఇక బీఆర్ఎకు కంచుకోట కరీంనగర్. ఇక్కడి నుంచే 2014, 2018లో 12 అసెంబ్లీ స్థానాలు గెలిచింది. 2023 ఎన్నికల్లో మాత్రం జగిత్యాల, కోరుట్ల, సిరిసిల్ల, కరీంనగర్, హుజూరాబాద్‌లో విజయం సాధించింది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజవర్గాల విషయానికి వస్తే కరీంనగర్, హుజూరాబాద్ సిరిసిల్లలో పార్టీ విజయం సాధించింది. మరో నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలిచింది. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో విజయం ఆ పార్టీకి ఇబ్బందిగా మారింది. మరో వైపు సిట్టింగ్ ఎంపీగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఉన్నారు. ఆయన ఇప్పటికే పాదయాత్ర చేపట్టారు. ఎన్నికల వరకు యాత్ర సాగేలా ప్రణాళిక రూపొందించు కున్నారు. మరో వైపు అయోధ్య రాముడి చిత్రపటాలు ప్రతీ ఇంటికి పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టబోతున్నారు. దీంతో బీఆర్ఎస్ ఓటు బ్యాంకు ఈసారి కాంగ్రెస్, బీజేపీ పంచుకునే అవకాశం కనిపిస్తోంది. ఇక కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో మైనారిటీ ఓట్లు కూడా ఎక్కువే, కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికల్లో వీరే గెలుపు ఓటములను నిర్ణయిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లోనూ వారి ఓట్లతోనే గంగుల కమలాకర్ స్వల్ప మెజారిటీతో గట్టెక్కారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లోనూ మైనారిటీ ఓట్లు ఈసారి కాంగ్రెస్కు పోల్ అవుతాయని తెలుస్తోంది. దాదాపు 60 వేల మంది మైనారిటీ ఓటర్లు ఉన్నారు. పార్లమెంట్ పరిధిలో లక్ష వరకు మైనారిటీ ఓట్లు ఉంటాయిన అంచనా. ఇక బీఆర్ఎస్ హిందూ ఓట్లు.. ఈసారి పూర్తిగా బీజేపీకి పోలవుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఆ పార్టీ అభ్యర్థి వినోద్‌పై వ్యతిరేకత లేకపోయినా.. హిందూ ఇజంపై ఆ పార్టీ నేతల వైఖరి, కేసీఆర్ అహంకారం, కేసీఆర్ అతివిశ్వాసం కారణంగా హిందు ఓటర్లు కూడా బీఆర్ఎస్‌కు ఓటు వేయడానికి వెనుకాడుతున్నారని తెలుస్తోంది.

నకిలీ బ్రాండ్ల తయారీ ముఠా గుట్టు రట్టు

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : కాచిగుడా పోలిస్ స్టేషన్ పరిధిలో నిత్యావసర సరుకుల ను డూప్లికేట్ ,నకిలీ ప్రొడక్ట్స్ తయారు చేస్తున్న ముఠా ను టాస్క ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసారు. ప్రజలను మోసం చేస్తు..నకిలీ నిత్యావసర సరుకులను తయారు చేస్తున్న 4గురు ముఠా సభ్యులను పట్టుకున్నారు. నకిలీ నిత్యావసర సరుకులు తయారు చేస్తున్న మహేందర్ సింగ్ తో పాటు. పార్టనర్స్ మితిలేష్ కుమార్,త్రియం కుమార్ లను అరెస్ట్ చేయగా షామ్ భాటి, కమల్ భాటి, జైరాం లు పరారీలో ఉన్నారు. ప్రముఖ వ్యాపార సముదాయాలకు చెందిన లేబుల్స్ ను తయారు చేసి మోసాలకు పాల్పడుతున్నారు. రెడ్ బూల్ టీ పౌడర్, సర్ఫ్ ఎక్సల్, టైడ్, కోకొనట్ ప్యారాశుట్ ఆయిల్, ఎవరెస్టు మసాలాలు, హార్పిక్, లైజల్ వంటి పేర్లతో నకిలీ సామాగ్రిని తయారు చేస్తున్నారు. ఈ నకిలీ వస్తువులను మైలార్ దేవులపల్లి, కటేదాన్ లో తయారుచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తయారు చేసిన నకిలీ నిత్యావసర సరుకులను నగరం ఔట్ సైడ్,మారుమూల గ్రామాలలో ఉన్న కిరాణా దకాణాలకు తరలిస్తున్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215